# కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ, ఎన్నికల అధికారి**



కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ, ఎన్నికల అధికారి

ఖమ్మం రూరల్, నవంబర్ 11: కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని పొన్నెకల్ గ్రామ పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల సాదారణ పరిశీలకులు సత్యేంద్రసింగ్, కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పరిశీలించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూం, ఈవీఎంలు భద్రపరిచే ర్యాకులను వారు పరిశీలించారు. కిటికీల భద్రతను పరిశీలన చేశారు. మోడల్ కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ టేబుల్లను నిశితంగా పరిశీలన చేశారు. లెక్కింపు కోసం ఏర్పాటు చేయబోయే 14 టేబుళ్లు, రాజకీయ పార్టీల ఏజెంట్లు చూడడానికి వీలుగా ఏర్పాటు చేసే బారికేడ్లు టేబుళ్లను పరిశీలించారు. ఏజెంట్లు, అధికారులు ప్రవేశమార్గాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మదుసుధన్ నాయక్, బీ సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, అదనపు డీసీపీ ప్రసాదరావు, ఆర్డీవోలు జీ గణేష్, అశోక్, చక్రవర్తి, ఎం రాజేశ్వరీ, శ్రీనివాసులు, డీడబ్ల్యూవో టీ సుమా, ఏసీపీలు గణేష్, బస్వారెడ్డి, ఆర్ అండ్‌బీ శ్యాంప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో క్రీడలకు ప్రోత్సాహం



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

తిరుమలాయపాలెం, నవంబర్ 11: అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు తిరుమలాయపాలెం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఏడుగురు విద్యార్థులను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ.. తిరుమలాయపాలెం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు అజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సుమన్, చరణ్ ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చరణ్, సంతోష్, వరుణ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రూత్ మార్క్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వీణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అందరికీ అండగా ఉంటా

**బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

కూసుమంచి, నవంబర్ 11: రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, ఎల్లప్పుడూ మీ అందరికీ అందుబాటులో ఉంటానని పాలేరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. కూసుమంచి మండలం పోచారంలో ఆత్మ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రం వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా సాగునీటి విషయంలో సీఎం కేసీఆర్ అనేక ప్రాజెక్టులు కట్టారని తెలిపారు.

**రైతుల భూములు కాపాడాం..**

సీతారామ ప్రాజక్టు కోసం కాలువ తవ్వితే రైతులు విలువైన భూములు కోల్పోతుండడంతో వాటిని కాపాడడం కోసం సొరంగ మార్గంలో నీటిని మళ్లించి రైతులకు సంబంధించిన భూములు కాపాడామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని కులాలు, మతాలకు తన శక్తి మేర సహాయాన్ని అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా పథకాలు అమలు చేశారని, ప్రభుత్వం అందిస్తున్న వాటితో పాటు పేదలకు ఎమ్మెల్యే సొంతంగా సహాయాన్ని అందించాడని అన్నారు. కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, జడ్పీటీసీ ఇంటూరి బేబి, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పోచారంలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం..



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ కూతురు దీపిక



ఇంటింటి ప్రచారం చేస్తున్న కందాళ విజయమ్మ

**ఇంటింటి ప్రచారంలో దీపిక, దీప్తి, విజయమ్మ, నాయకులు**

కూసుమంచి, నవంబర్ 11: నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు కార్యకర్తలు ప్రచారాలు చేశారు. అందులో భాగంగా నేలకొండపల్లి మండలం చెరువుమాధారంలో శనివారం ఎమ్మెల్యే కూతురు దీపిక ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని సాగించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, సంక్షేమ పథకాలు మళ్లీ రావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇంటింకీ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ నంబూరి శాంత, ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆడబిడ్డల పక్షపాతి సీఎం కేసీఆర్**

ఖమ్మం రూరల్, నవంబర్ 11: ఆడబిడ్డల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, మరోమారు బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ అన్నారు. శనివారం మండలంలోని వెంకటగిరి, గుదిమళ్ల, ఇందిరమ్మకాలనీ ఫేస్-1, ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 ఏరియాల్లో కూతురు దీప్తితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా, శిశు సంక్షేమం కోసం బీఆర్ఎస్ అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, మూడవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే సౌభాగ్య లక్ష్మి పథకం అందుబాటులోకి వస్తుందన్నారు. తద్వార ప్రతి నిరుపేద మహిళకు నెలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. పేదల కుటుంబాలకు ఎమ్మెల్యే కందాళ చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ తెలిసిందేనన్నారు. బాధిత కుటుంబాలకు భరోసాగా నిలిచిన కందాళకు అండగా ఉండాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కందాళ ఉపేందర్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



ఇంటింటి ప్రచారంలో ఓటు అడుగుతున్న దీప్తి

## ప్రొఫెసర్ జరుపుల రమేశ్‌కు 'గురుస్పందన' పురస్కారం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 11: స్వచ్ఛంద సంస్థ స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో శనివారం గురు స్పందన అవార్డు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు విలువైన భవిష్యత్ అందించడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న తెలుగుశాఖ అధ్యక్షుడు ప్రొఫెసర్ జర్పుల రమేశ్‌కు గురుస్పందన అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు రమేశ్‌ను అభినందించారు.

# విద్యాసంస్థల్లో దీపావళి సంబురాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 11: దీపావళి సందర్భంగా శనివారం విద్యాసంస్థల్లో ముందస్తుగా సంబురాలు జరుపుకున్నారు. కాలుష్యం లేని ఎకో ఫ్రెండ్లీ దీపావళిని చిన్నారులు జరుపుకున్నారు.

రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో చెడుపై మంచి విజయానికి సూచకంగా దీపావళిని జరుపుకుంటారని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. స్కూల్‌లో జరిగిన దివాళి వేడుకల్లో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి, ప్రిన్సిపల్ ప్రసన్నరావు పాల్గొన్నారు.

విన్‌ఫీల్డ్ పాఠశాలలో.. చిన్నారులు చూడముచ్చటగా లక్ష్మీదేవికి పూజలు చేసి ముగ్గులను చేశారు. డైరెక్టర్స్ మన్నె కిశోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దె పుల్లారావు పాల్గొన్నారు.

స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో చిన్నారులు కాకరపూలు, చిచ్చుబుడ్లతో సరదాగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వజ్ఞ, రెజోనెన్స్ ది స్కూల్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పటాకులు కాల్చి సంబురాలు చేశారు. విద్యాసంస్థల డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, నీలిమ పాల్గొన్నారు.

త్రివేణి స్కూల్‌లో.. జాతి, కుల, మత వర్గ విభేదాలు లేకుండా దీపావళి పండుగను నిర్వహించారు. యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

టైనిటాట్స్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ శెట్టి భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో..




సర్వజ్ఞ పాఠశాలలో..



టైనిటాట్స్ స్కూల్‌లో..